# నేడు చేర్యాలకు సీఎం కేసీఆర్

- ప్రజాఆశీర్వాద సభలో ప్రసంగించనున్న గులాబీ దళపతి
- వేలాదిగా తరలిరానున్న ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు
- బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య

చేర్యాల, నవంబర్ 17 : గులాబీ దళపతి, సీఎం కేసీఆర్ శనివారం చేర్యాలలో నిర్వహించే ప్రజాఆశీర్వాద సభకు హాజరుకానున్నారు. బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించే సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు, పార్టీ శ్రేణులు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చేర్యాల పట్టణంలోని మార్కెట్ యార్డు పక్కన ఏర్పాటు చేసిన ప్రజాఆశీర్వాద సభ స్థలాన్ని బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కలిసి పరిశీలించారు. అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ఇటీవల జనగామలో సీఎం కేసీఆర్ సభ జరిగిందని, చేర్యాల ప్రాంత ప్రజల కోరిక మేరకు శనివారం చేర్యాల పట్టణానికి ముఖ్యమంత్రి మధ్యాహ్నం 3గంటలకు రోడ్డు మార్గంలో వస్తున్నట్లు తెలిపారు. ప్రజాఆశీర్వాద సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.జనగామ నియోజకవర్గ గులాబీ శ్రేణులు మొత్తం బీఆర్ఎస్ విజయం కోసం కథం తొక్కుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయమై జనగామ సభలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఉద్యమ సమయం నుంచి నేటి వరకు చేర్యాల ప్రాంతం కేసీఆర్ వెంట నడిచిందని, ఇప్పుడు అదే దారిలో వెళ్లేందుకు సిద్ధంగా ఉందన్నారు. సిద్దిపేట, గజ్వేల్‌లో జెండా ఎత్తితే, ఇక్కడ జెండా ఎత్తారని, అక్కడ గజ్జెకడితే ఇక్కడ గజ్జకట్టి పాటలు పాడి కేసీఆర్‌కు, ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచినట్లు తెలిపారు. ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ చెప్పింది వింటారని, బీఆర్ఎస్‌కు అండగా ఉంటారని తెలిపారు. గతంలో ఎమ్మెల్యేగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని రెండుసార్లు ఎలా ఆదరించారో తనను కూడా ఆదరించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీకి జనగామ నియోజకవర్గంలో ఇక్కడ అద్భుతమైన మెజార్టీ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, సుశిక్షుతులైన బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్దఎత్తున వచ్చి సభను విజయవంతం చేయాలని పల్లా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, టౌన్, మండల అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, అనంతుల మల్లేశం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి, రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, కొమురవెల్లి మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ ముస్త్యాల కిష్టయ్య పాల్గొన్నారు.



బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి



కొండాపురంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



వావిలాలలో మంత్రి ఎర్రబెల్లికి మద్దతు తెలుపుతున్న ప్రజలు

# కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలే

- సీఎం కేసీఆర్ పాలనలోనే సమగ్రాభివృద్ధి
- సంక్షేమ పథకాలందిస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలి
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి రూరల్, నవంబర్ 17: 'కాంగ్రెస్ పాలనలో రైతులు నానా కష్టాలు పడ్డారు.. కరెంట్ సక్రమంగా రాక పంటలకు నీరందించలేక నష్టపోయారు.. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని టీ-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు..' అని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఎన్నికలు సమీపించడంతో రేవంత్‌రెడ్డి బ్రోకర్ మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పాలకుర్తి మండలం వావిలాల, కొండాపురం, దర్దేపల్లి, వల్మిడి, మంచుప్పుల, చెన్నూరు, విస్నూరు, దళిత కాలనీ, లక్ష్మీనారాయణపురం, తీగారంలో మంత్రి ఎర్రబెల్లి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రోడ్డు షోలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లు కోలాటాలు, బోనాలతో ఎర్రబెల్లికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. గొల్ల కురుమలు గొర్రెపిల్ల, గొంగడితో సత్కరించగా, గీత కార్మికులు ఎర్రబెల్లికి కల్లు రుచి చూపించారు. రేలారే గంగ, జానపద గాయని కనకవ్వ పాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఏం జరిగింది.. కాంగ్రెస్ 60 ఏళ్ల పాలనలో ఏం చేసిందని ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ నేతలు ఆబద్ధాలు చెప్పడంలో దిట్టని, వారి మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నారని, వ్యవసాయదారులకు రైతుబంధు, రైతుబీమా, ఆసరా పథకంలో వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇస్తున్నారని వివరించారు. ఆడబిడ్డల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీము భారక్ పథకాలను ప్రవేశ పెట్టారని ఎర్రబెల్లి తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతు బంధు పథకం అమలు కాదని, 24 గంటల కరంటు కాస్తా మూడు గంటలు అవుతుందన్నారు. టీ-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి బ్రోకర్ మాటలు మాట్లాడుతూ మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్నారని మండిపడ్డారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామానికి 100 ఇళ్లను మం జూరు చేస్తానన్నారు. ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎర్రబెల్లి ప్రజలను కోరారు.



మాట్లాడుతున్న ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు

### ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవలు..

మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలుగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వృత్తి నైపుణ్యాలను పెంపొందించామని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇప్పించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణ అందించి జాబ్‌మేళాల్లో ఉద్యోగాలు ఇప్పించామన్నారు. వేలాది మందికి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించినట్లు ఎర్రబెల్లి వివరించారు. కరోనా సమయంలో ప్రజల మధ్య ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి నిత్యావసర వస్తువులు అందించామని ఆయన పేర్కొన్నారు.

### ప్రజల మధ్య లేనివారికి ఓటేయొద్దు..

ఇవాళ ఇక్కడ.. రేపు ఎక్కడో తెలియని వాళ్లకు ఓటు వేయొద్దని మంత్రి ఎర్రబెల్లి ప్రజలను కోరారు. ప్రజల కోసమ పనిచేసే తాను అంరరి కష్టసుఖాల్లో భాగస్వాములవుతున్నానని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా చెప్పుకునే వారికి ఈ ప్రాంతంపై కనీస అవగాహన ఉందా అని ప్రశ్నించారు. డబ్బులతో ఓటర్లను మభ్యపెట్టి యత్నిస్తున్నారని, ఈ ఎన్నికల్లో ఓడిపోతే ఆమెరికాకు తిరిగి వెళ్లడం ఖాయమన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి చేస్తున్న తనను, తెలంగాణ రూపురేఖలు మార్చిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలువాలని కోరారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు మాట్లాడుతూ అభివృద్ధిలో రాష్ట్రంలోనే పాలకుర్తి నియోజకవర్గం నాలుగో స్థానంలో ఉందన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

### ఎర్రబెల్లిని గెలిపించాలి :ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి

టీ-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దగాకోరు మాటలతో తనను మోసం చేశాడని ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరిన ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి తనకు టికెట్ ఇస్తానని చెప్పి ఝాన్సీరెడ్డికి అమ్ముకున్నాడని ఆరోపించారు. త్వరలోనే రేవంత్‌రెడ్డి నిజస్వరూపాన్ని, ఝాన్సీరెడ్డి మోసాలను ప్రజలకు వెల్లడిస్తానని చెప్పారు. అభివృద్ధి కాముకుడైన దయాకర్‌రావును గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, సర్పంచ్‌లు గంట పద్మాభాస్కర్, మంగ భాగ్యమ్మ , ఇమ్మడి ప్రకాశ్, బొమ్మగాని కొమురయ్య, కత్తి సైదులు, పుస్కూరి పార్వతి రాజేశ్వర్‌రావు, నకీర్త యాకయ్య, బుర్క కుమార్, మల్యాల సరిత పరశురాములు, ఎంపీటీసీలు నల్లపు మౌనిక ఆశోక్, గుగులోత్ వసంత, లావుడ్యా లలిత దేవేందర్, మంద వీరలక్ష్మి సోమయ్య, తాళ్ల సోమనారాయణ, పుస్కూరి కళింగరావు, మాటూరి యాకయ్య, బెల్లి సోమ య్య, బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు జలగం ఆంజ య్య, ఆనపర్తి శాంతయ్య, పోశాల వెంకన్న, సంపత్ శ్రీపాల్‌రెడ్డి, దారవత్‌బాలునాయక్, బానోత్ మహేందర్, వనమాల సోమనాథం, కారుపోతుల వెంకటయ్య, కారుపోతుల వేణు, ఎండీ నాసర్, ఎండీ ఆఫ్రోజ్, అరూరి పరశురాములు, గుండెవెని శ్రీకాంత్, బొడిగే ప్రదీప్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, భూమ రంగయ్య, గిరగాని సమ్మయ్య, తాడెం రవి, ముత్తినేని కర్ణాకర్, దరావత్ యాకూబ్, జలగం సోమనర్సయ్య, ఘనపురం సురేశ్, నిమ్మల అనిల్, కోడెం సాయిరాం, వాసు నాయక్, మేరుగు పెద్దాపురం, అడ్డూరి మాధవరావు పాల్గొన్నారు.

# ఆశీర్వదిస్తే గ్రామాలను అభివృద్ధి చేస్తా

- కల్లెంలో ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి
- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

లింగాలఘనపురం, నవంబర్ 17 : ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తానని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్ అధ్యక్షతన శుక్రవారం మండల కేంద్రంలో కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సీఎం కేసీఆర్ అవకాశం ఇచ్చారని తెలిపారు. తనను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రజల కోసం అభివృద్ధి పనులు చేపడుతానన్నారు. ఈ మండలంలోని కల్లెంలో ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పేందుకు కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించి వలసలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటానని శ్రీహరి తెలిపారు. కురుమలు ఒక్క సారి మాట ఇస్తే వారు దానికి కట్టుబడి ఉంటారనే నమ్మకం తనకు ఉందని, ఎన్నికల్లో తనకు ఘన విజయం చేకూర్చాలని కోరారు..



కురుమల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

### గొల్లకురుమల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

గొల్లకురుమల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కడియం శ్రీహరి తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే గొర్రెల పంపిణీ చేపట్టారని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున కొన్ని వాగ్దానాలు చేయలేకపోతున్నానని, ఆరునూరైనా సీఎం కేసీఆర్ ప్రకటించిన గొర్రెల పంపిణీ పథకాన్ని పూర్తి చేయిస్తానన్నారు. సమైక్య పాలనలో లింగాలఘనపురం మండలంలో కరువు తీవ్రంగా ఉండేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీడు భూములకు గోదావరి జలాలు అందుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో అవినీతి కాంగ్రెస్, మతతత్వ బీజేపీని ఓడించి ముచ్చటగా మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్లు మల్గ శ్రీశైలం, బుషిగంపల ఉపేందర్, కేమిడి యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు గుర్రం బాలరాజుగౌడ్, గొరిగె మల్లయ్య, గువ్వల రవి, బుషిగంపల ఆంజనేయులు, కత్తుల శ్రీపాల్‌రెడ్డి, గట్టగల్ల శ్రీహరి, గాదెపాక విష్ణు, కొత్తకొండ గంగాధర్, కేమిడి కవితావెంకటేశ్, ఎడ్ల రాజు, కేమిడి యాదగిరి, కూకట్ల మల్లయ్య, ఏదునూరి వీరన్న, ఉడుగుల భాగ్యలక్ష్మి, బోయిని జంపన్న, బోయిని శిరీషరాజు, బూడిద జయ రాజేశ్వర్‌గౌడ్, కాటం విజయకుమారస్వామి పాల్గొన్నారు.

